# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 170 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 13 మే 2025



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)


# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబుడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్



**అక్షర వేదం/హైరాబాద్,మే12:** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు,

వివరాలు 2లో



# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్దమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 12:** పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్దంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై

వివరాలు 2లో



# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 12:** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన



**అక్షర వేదం/హైరాబాద్,మే12:** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల

వివరాలు 2లో

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

▪ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి ▪పాక్లోఓ పౌరులకు నష్టం కలగుండా దాడులు ▪ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం ▪అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు ▪ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి



**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 12:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని

వివరాలు 2లో

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**అక్షర వేదం/హైరాబాద్,మే12:** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌర వాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను

వివరాలు 2లో






# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**అక్షర వేదం/ఖమ్మం,మే12:** బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల

వివరాలు 2లో

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

## - భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

**అక్షర వేదం/ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సిందూర్ ÷–లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామ న్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధు నిక పర్యావరణ వ్యవస్థలను రూపొందిం చడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్ని జెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ–దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచే స్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు–బడుల ఆకర్షణలో అగ్ర స్థానంలో ఉందన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ–ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేముందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ–ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.



# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు, అమాయక ప్రజల ఊచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిస్సైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్దాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు– ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవా దం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)




ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావ రాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు– మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందు కున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడా నికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. బహుళ ఆయుధ వ్యవ స్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడిం చారు. వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమ ర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైత ం వినియో గించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలి గామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు– చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రి–టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ– రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు–ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్ర ల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ– 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలం దించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు–, డ్రోన్ –టె–క్నాలజీ లేకుం డా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగో ళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు–న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు– ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, –టె–లీ–ఎడ్యుకేషన్, –టె–లీ–మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్–1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చా రన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు– పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ–జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు– పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ–జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్ర చారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నాన్న వచ్చేయి లఘు చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి



**అక్షర వేదం/రాయికల్ మే 12:** రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నటించిన "నాన్న వచ్చేయి" లఘు చిత్రం పోస్టర్ ను జిల్లా విద్యాధికారి కె.రాము ఆయన కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించి,చిత్రాన్ని విడుదల చేశారు.అక్కినపెల్లి సతీష్ దర్శకత్వంలో కృష్ణ చైతన్య ట్యూన్స్,యుట్యూబ్ చానెల్ వారు నిర్మించిన ఈ చిత్రం ఆటల కోసం చదువును,చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదని,పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యమని దర్శకులు సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల మే12:** ఇటీవల మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా నియామకం అయిన చెర్లపల్లి ఆనంద్ గౌడ్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సోమవారం సన్మానించారు.ఈ సంద ర్భంగా ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్ మాట్లాడుతూ ఆనంద్ గౌడ్ భవిష్య త్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరో హించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్య క్షులు తోగిటి రాజశేఖర్ న్యా యవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, బద్దం ల క్ష్మా రెడ్డి,బోడ లక్ష్మణ్, ఏలేటి రామ్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ఓగు లపు శేఖర్,బక్కూరి రమేష్, రాంపల్లి జగన్,ద్యావని స త్యనారాయణ, రమ ణ, అనిరుధ్, వెంకటేష్ తదితరులు ఉ న్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఆకస్మిక దాడులు



**అక్షర వేదం/కోరుట్ల మే 12:** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మెట్ పల్లి పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై దాడులు నిర్వహించి తనిఖీలు చేసి పరిశుభ్రత మరియు వారు వి నియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లా స్టిక్ ను స్వాధీన పరుచుకొని సు మారుగా 1500 రూపాయలు జరి మానాలు విధించడంతో పాటు బ ట్ట సంచుల వాడాలని తెలపడం జ రిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడు తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూ ర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యా గులు వాడాలని తెలిపినారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పరిశుభ్రత పాటించా లని ఏరోజుకారోజు మటన్ చికెన్ గాని ఫ్రెష్ గా వండి ఇవ్వాలని ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వండి ఇ వ్వరాదని అలాంటిది మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలి పారు.దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలప డం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,పున్నం నాయక్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

# అమర జవాన్ల త్యాగం మరువలేనిది

● మురళి నాయక్, సచిన్ యాదవ్‌లకు శ్రద్ధాంజలి



**హైదరాబాద్, మే 12 (అక్షర వేదం) :** సైనికుల సాహసంతోనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని ఓల్డ్ సిటీ వాకర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఉమేష్ గౌడ్ అన్నారు. పాక్ భారత్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో 14 మంది పాక్ సైనికులను చంపిన తెలుగు జవాన్ అమరవీరులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు 2 నిముషాలు మౌనం పాటించి జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సైనికులకు వెన్ను దన్నుగా ఉండాలని అమెరికా పర్యటనలో ఉన్న అసోసియేషన్ ముఖ్య సలహాదారు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తన సందేశాన్ని పంపారు. ఆర్య సమాజ్ ప్రచార కార్యదర్శి, జాతీయ యోగ గురువు ఎస్.రామకృష్ణశాస్త్రి అమరవీరుల జవాన్లపై శాంతి గేయాలను పాడారు. ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టి.నరేందర్ రెడ్డి, కే.రఘు, బి.శేఖర్, ఎం.కిరణ్ చారి, ఎస్.సురేందర్, బి.ఆంజనేయులు చారి, ఎం.శశిధర్ చారి, బి.వెంకటేష్, విజయ్ కుమార్, రాజ ప్రభు, బాక్సింగ్ కోచ్ ప్రతాప్, ప్రదీప్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో పుష్కర పనులు పరిశీలిస్తూ పర్యవేక్షించారు



**అక్షర వేదం/కాళేశ్వరం: మే 12 :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కాళేశ్వరంలో పుష్కర పనులు పరిశీలిస్తూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వేలకోట్లు వెచ్చేంచి కలెక్టర్ భవనం..

● మండుటెండల్లో పార్కింగ్.. ● పార్కింగ్ షెడ్యూస్ లేక చెట్లే అవసం....

**అక్షర వేదం/మల్దకల్ మే12:** ప్రజావాణికీ వచ్చే ఫిర్యాదు దారుల వాహనాలు మండుటేండల్లో...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాలు ఏర్పాటు చేయగా అందులో జోగుళాంబ గద్వాల జిల్లా 2016 సంవత్సరంలో ఏర్పాటు కాగా కాలక్రమేణా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం వేలకోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టారు.అన్నీ హంగులతో నిర్మాణం చేపట్టిన కొన్ని లోపాలు మాత్రం స్పష్టంగా కన్పిస్తున్నాయి.విశాలంగా గదులు గార్డెన్, జాతీయజెండాతో కలెక్టర్ కార్యాలయ భవనం హుందగా కన్పిస్తున్నప్పటికి ప్రతి సోమవారం సమస్యలతో ప్రజావాణికీ వచ్చే వాహనదారుల బండ్లు మాత్రం పార్కింగ్ నీడ లేక చెట్లు క్రింద మండుటెండల్లో వాహనాలను పెట్టి కాలం వెళ్ళాతిస్తున్నారు..వేసవికాలం అధిక తాపం వేడిమికి అనుకోని ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరన్నాది ఆలోచన చెయ్యాలని వాహనదారులు వాపోతున్నారు..కనీసం ఈ మూడు మసాలలో రెండు మాసాలు పూర్తిగా కాగా ఈ మాసంలో అధికాతాపం ఉండటం వల్ల చలువ పందిళ్ళు వేస్తె కోద్దిగైన ఉపశమనం కల్గుతుందాని వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు...



# కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ నర్సెస్ డే



**హైదరాబాద్, మే 12 (అక్షర వేదం) :** ఇంటర్నేషనల్ నర్సెస్ డే ను పురస్కరించుకొని సోమవారం కేర్ హాస్పిటల్స్ తమ నర్సింగ్ సిబ్బంది సేవలకు కృతజ్ఞతగా 'మా నర్సులు–మా భవిష్యత్తు–కేర్ యొక్క ఆర్థిక శక్తి' అనే థీమ్ తో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. కార్పొరేట్ కార్యాలయం నుండి ఈ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. మొత్తం నెట్‌వర్క్ ఆసుపత్రులన్నిటిలో ఒకేసారి ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సామాజిక బాధ్యతలో భాగంగా కేర్ హాస్పిటల్స్ వివిధ నగరాలలో అనాథాశ్రమాల్లోని పిల్లల కోసం ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాలు నిర్వహించింది. ఇందులో పిల్లలకు పీడియాట్రిక్ చెకప్‌లు, పోషకాహార సూచనలు, డాక్టర్ కన్సల్టేషన్‌లను అందించింది. కేర్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ డా.విన్సీ అశోక్ త్రిభువన్ నేతృత్వంలో హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్‌లో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసర్ డా.నిఖిల్ మాథుర్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ డా.అమిత్ సింగ్, వెస్ట్, సెంట్రల్ ఇండియా రీజినల్ సీఈఓ హరీష్ త్రివేది, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వినోద్ రామణ్ తో పాటు, వివిధ ఆసుపత్రుల హెడ్‌లు, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఖనిలో దుర్గామాతకి లక్ష పుష్పార్చన వేడుక

● వైశాఖమాస పూర్ణిమ విశిష్టతను వివరించిన సేవ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్





**అక్షరవేదం/గోదావరిఖని: మే12:** సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం లక్ష మల్లెల పుష్పార్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్జీ1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పూజలలలో డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ పి. పి సతీమణి విజయ వెంకటేశ్వర్లు, ఆర్జీ, 1,2, 3 అడ్రియాల జనరల్ మేనేజర్ల సతీమణులు, ఆలయ కమిటి సభ్యులు, లేడిస్ క్లబ్ సభ్యులు పుష్పార్చన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో లక్ష్మి అష్టోత్తర సహస్ర నామ పూజలు, లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ.. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో వచ్చు పౌర్ణమికి గొప్ప విశిష్ఠత కలదని అమ్మవారిని పూలతో పూజించడం వలన ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యములు కలుగుతాయని ప్రకృతి వైపరిత్యాలు తొలగిపోయి అందరు సుఖ సంతోషాలతో విరాజిల్లుతారని ప్రకృతి సస్యశ్యామలంగా ఉండి పాడి పంటలతో అభివృద్ధి చెందెందుకు ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ఆవరణలో భక్తులు తీర్థ ప్రసాదములు అన్నధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు లలిత్ కుమార్, బైద్య, వారి సతిమణులు ఉమా, సుధా, లలిత, సునీత, అలివేణి, కృష్ణ, సోనాలి, నిర్మల తదితరులు పాల్గోన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తాం: ఐఎన్టియుసి

● 20లక్షల వడ్డీ లేని రుణం మారుపేర్ల సమస్య త్వరలోనే పరిష్కరిస్తాం.. ● సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి తెలిపారు

**అక్షరవేదం/గోదావరిఖని: మే12:** ఈనెల 8న ఐఎన్టియుసి కోర్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సింగరేణి కార్మికుల సమస్యలపై జరిగిన చర్చల వివరాలను సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి మాట్లాడుతూ సింగరేణి ఎన్నికలలో ఐ ఎన్ టి యు సి ఇచ్చిన ఆరు హామీలు అమలు పరిచామని అలాగే సొంతింటి కల, 20లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, మారు పేర్లు, విజిలెన్స్ కేసు పెండింగ్ సమస్యల పరిష్కారానికి కోర్ కమిటీలో ప్రత్యేకంగా చర్చించామని తెలిపారు. అలాగే సింగరేణిలో 18,000 మంది డిపెండెంట్ లో ఉద్యోగాలు పొందారని వారిలో సుమారు 1900 మంది మహిళా కార్మికులు విధుల్లో చేరారని అన్నారు. వీరిలో ఎక్కువమంది ఉన్నత చదువులు చదివారని సింగరేణిలో పలు విభాగాలలో అవకాశాలను బట్టి సింగరేణి ఏరియా ఆసుపత్రి జనరల్ మేనేజర్ కార్యాలయము వివిధ హోదాల్లో గల ప్రదేశాలలో వారి ప్రతిభను బట్టి సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో 11 ఏరియాలనుండి సెంట్రల్ కమిటీ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో చర్చించిన వివరాలను సి అండ్ ఎండి బలరాం నాయక్ అలాగే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించామని అందుకు వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి సొంతింటి కల అమలు పరుద్దామని తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వద్దేపల్లి దాస్ కు సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నియమిం చారన్నారు. ఈ సందర్భంగా దాసును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం, రవీందర్ రెడ్డి, కైలాస్ కోటి శ్రీనివాస్, సిరిపురం నర్సయ్య, దామోదర్, గడ్డం కృష్ణ, అనిల్ కుమార్, పూసల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ ఐఐటీలో పిహెచ్‌డి ఇంటర్వ్యూకు బౌతు మహేష్




**అక్షర వేదం/మహా ముత్తారం: మే 11 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన బౌతు యశోద రాజయ్య దంపతుల కుమారుడు బౌతు మహేష్ అనే యువకుడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీలో పి హెచ్ డి చేసేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మెరిట్ సెలక్షన్ లో ఎంపికై ఇంటర్వ్యూ కొరకు పిలుపు రావడం జరిగిందన్నాడు. తను ఆటోమేషన్ స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అనే అంశంపై పరిశోధన చేస్తున్నట్లుగా తెలిపాడు. చిన్నప్పటినుండి విద్యాభ్యాసంలో చురుకుగా రాణిస్తున్న మహేష్ ఎంటెక్ కంప్లీట్ చేసి ఎంటెక్లో టాపర్గా నిలిచినట్లు తెలిపాడు. తన గురువు డాక్టర్ బుర్ర శ్రీనివాస్ మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ గైడెన్స్ తో ఐఐటికీ వెళ్తున్నట్లు తెలిపాడు. అలాగే వివిధ కంపెనీలలో పనిచేసి అనుభవం పొందినట్లుగా తెలిపాడు. భారతదేశంలో ప్రముఖ కంపెనీ అయిన ప్యారస్ డిఫెన్స్ స్పేస్ టెక్నాలజీ లిమిటెడ్ లో మేనేజ్మెంట్ ట్రైని చేశానని తెలిపాడు. అదేవిధంగా మిర్రంట్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లో సర్వీస్ ఇంజనీర్ గా పనిచేశానన్నాడు. ఇటీవల విడుదలైన గ్రూపు 2 ఫలితాలలో క్వాలిఫై అయినట్లు మహేష్ తెలిపాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తాను ముందుకు వెళుతున్నట్లు మహేష్ తెలియజేశాడు. ఇంకా ఉన్నత చదువులు చదివి పట్టుదలతో సంకల్పించిన ఆశయాన్ని పరిశోధనలను తప్పకుండా సాధిస్తానని తెలిపాడు. సెల్ ఫోన్లకు అంకితమై సమయాన్ని వృధా చేస్తున్న నేటి యువతరానికి మహేష్ ఒక ఆదర్శవంతమైన యువకుడని పలువురు అభినందిస్తున్నారు.

# యాదవులందరం ఏకమైతేనే హక్కుల సాధన సాధ్యమవుతుంది

- యాదవ సంఘం అడహాక్ కమిటీ

**జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**



**అక్షర వేదం/కోరుట్ల మే 12:**రాష్ట్ర వ్యాప్తంగా యాదవులందరం ఏకమైతేనే జనాభా ప్రాతి పదికన న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హ క్కులు సాదించుకోవడం సాధ్యమవు తుందని యాదవ సం ఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగన వేని మల్లేష్ యాదవ్ అన్నారు. సారంగా పూర్ మండలం కోనాపూర్ గ్రామ యాద వ సంఘ భవనంలో జరిగిన సమావేశం లోయాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదవనేనిరా జలింగంయాదవ్,రెబ్బాస్ మల్లయ్య యాదవ్ ,చిర్రం గంగన్న యాదవ్, లతో కలిసి పా ల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం జనాభా ప్రాతి పదికన యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర వి షయాలు చర్చించారు.అనంతరం కో నాపూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం మంది సభ్యత్వం తీసుకోగ వారి కి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదు లందించారు.అనంతరంయాదవ సం ఘం అడహాక్ కమిటీ జిల్లా కార్య వర్గ సభ్యుడిగా పన్నాల హరీష్ యాదవ్ ని సారంగాపూర్ మండల ఇంచార్జి గాచెంది కొమురయ్య యాదవ్ లని యాదవ సం ఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడుగ నవేని మల్లేష్ యాదవ్ ప్రకటించారుఈ కా ర్యక్రమంలోకోనాపూర్ గ్రామ యాద వ సంఘ సభ్యులు ఆర్దవేణి భీమ య్య యాదవ్, చెంది చిన్న కొమురయ్య, గం గాధర్ యాదవ్, మల్లయ్య యాదవ్, మ్యాకల మల్లయ్య యాదవ్,ఎక్కల దేవి గంగమల్లయ్య పాల్గొన్నారు..

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వినిత్



**అక్షర వేదం/కోరుట్ల మే 12:**మెట్ పల్లి పట్టణంలోని తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో చికి త్స పొందుతున్న కిషోర్ అను వ్య క్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పే షెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కో సం వెతుకుతూ ఎనుగందుల ఉద య్ కుమార్ ని సంప్రదించగా మెట్ పల్లి పట్టణంలోని ఇండియన్ టైగ ర్స్ యూత్ సభ్యుడు, ఐసిఐసిఐబ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న నడికూడ వినిత్ ని సంప్రదించగా వినిత్ వెంటనే స్పందించి మెట్ పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.వినిత్ సమయంతో సంబంధం లేకుండా ర క్తం ఎప్పుడు అవసరం అయిన ఇ య్యడానికి సిద్ధంగా ఉంటాడు,త ను రక్తం ఇచ్చి 4 నెలల సమయం అయ్యిందని ఎవరికైనా రక్తం అవ సరం అయితే ఫోన్ చెయ్యమని అంటూ ఉంటాడు అని ఉదయ్ పే ర్కొన్నారు.అత్యవసర సమయం లో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన నడికూడ వినిత్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అను సంధాన కర్త ఉదయ్ కుమార్, ఇం డియన్ టైగర్స్ యూత్ సభ్యులు, ఐసీఐసిఐ బ్యాంక్ సిబ్బంది, పేషెం ట్ బంధువులు, స్నేహితులు అభి నందించారు.

# కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకాలు



**అక్షర వేదం/పెద్దపెల్లి: మే12:** పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వంశీకృష్ణ కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయస్థాయి కమిటీ అభ్యర్థులను మరియు అదే విధంగా తెలంగాణ స్థాయి కమిటీ అభ్యర్థులను జిల్లా స్థాయి కమిటీ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వారిలో మాస్టర్లు ఊదరి యాదగిరి పెద్దపల్లి ఇండియా జయింట్ సెక్రెటరీగా, అదే విధంగా ఎండి ఖదీర్ సుల్తానాబాద్ ఇండియా టోర్నమెంట్ టెక్నికల్ ఎగ్జామినర్, అదే విధంగా చాపిడి కుమార్ కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా కమిటీ మెంబర్ అదే విధంగా కలవల రమేష్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అదే విధంగా, తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా , రంగ రమేష్ మంచిర్యాల,ఐలవేణి రాము పెద్దపల్లి జిల్లా జయింట్ సెక్రెటరీగా మరియు ఐలవేణి లక్ష్మణ్, పెద్దపెల్లి జిల్లా ట్రెజరర్ గా నియమించడం జరిగింది.ఈ నియాకము కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా ప్రధాన కార్యదర్శి మారగాని సుదర్శన్ గౌడ్ మరియు అదే విధంగా కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా అధ్యక్షులు కొండిల్ల సదానందం లు( పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నియామకాలు జరపడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా మా యొక్క కిక్ బాక్సింగ్ యూనియన్ ఇండియా లో ప్రతి ఒక్కరిని సీనియర్ మాస్టర్స్ నీ , జూనియర్ మాస్టర్లని అందరినీ కలుపుకొని వెళ్తామనిఆయన తెలియజేశారు. అదేవిధంగాఎంపికైనవారుసంతోషాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణు..



**అక్షర వేదం/పెద్దపల్లి:** నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు,పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు,అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు,గన్ని బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర,సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశానికి,సైన్యానికి ఎలాంటి హాని కలగకూడదని 108 కళాశాలతో కనకదుర్గాదేవికి పంచామృతాలతో అభిషేకం

**అక్షర వేదం/రాయికల్ మే 12:** భారతదేశానికి, దేశ సైనికులకు ఉగ్రవాదుల నుండి ఎలాంటి హాని కలుగకూడదని, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా భారతదేశం సర్వ శుభములతో విజయకేతనం ఎగురవేయాలని, ఉగ్రవాదులు అంతం కావాలని,దేశ సరిహద్దుల్లోని జవాన్లకు లోకమాత దుర్గాదేవి యొక్క ఆశీస్సులను అందించాలని కోరుతూ...మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి గుట్టపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి మూలవిరాట్ కు 108 కళాశాలతో పంచామృతాల అభిషేకాన్ని అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.... మహిషాసుర మర్దిని అవతారం ఎత్తి రాక్షసులను అంతమొందించినట్లు అమ్మవారి అనుగ్రహంతో భారత జవాన్లు ముష్కరులను ఏరివేయాలన్నారు. అభిషేకానంతరం అమ్మవారికి మహా నైవేద్యాన్ని సమర్పించి,మంగళహారతి ఇచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య, సభ్యులు బాలయ్య,లింగారెడ్డి, గంగారం,శ్రీనివాస్,జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,తిరుపతి,భక్తులు పాల్గొన్నారు.





# అడిషనల్ పీపీకి సన్మానం చేసిన సుజిత్ రావు

**అక్షర వేదం/కోరుట్ల మే 12:** సుజిత్ రావు నివాసంలో మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సందర్భంగా చర్లపల్లి ఆనంద్ గౌడ్ని సన్మానించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.వారితో పాటు సీని యర్ న్యాయవాదులు ఓజ్జల శ్రీని వాస్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి,కల్లెడ గంగాధ ర్,బైండ్ల శ్రీకాంత్,పరశురాం,మొగిలి రాజేందర్ తదితరులు ఉన్నారు .

# గోధూర్‌లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల మే 12:** ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూరు గ్రామంలో కళాశక్తి గోధూ రు ఆధ్వర్యంలో గ్రామం లోని ఉ న్నత పాఠశాలలో ఉన్న బుద్ధ వి గ్రహానికి పూలమాలలు వేసి, మి ఠాయిలు పంచి ఘనంగా బుద్ధ పూ ర్ణిమ వేడుకలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పం చ్, సినీ నటులు గోధూరు మురళి, మాజీ ఎంపీపీ, జగిత్యాల జిల్లా రం గస్థల కళాకారుల సమాఖ్య కన్వీ నర్ కోటగిరి వెంకటస్వామి,విడిసి అధ్యక్షులు ఎడపల్లి స్వామి,మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్,బండి రాజేష్,ఇంద్రాల గం గాధర్,రాజేందర్, బూరం నారాయ ణ, తెలుకంటి గంగాధర్, నర్స య్య,సాత్పడి పురుషోత్తం, కోటగి రి క్రాంతికుమార్,రొయ్యల సత్యం, బూరం మురళి, కాంప్లెక్స్ స్కూల్ సమ్మర్ క్యాంప్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ ప్రారంభం



**అక్షర వేదం/మహా ముత్తారం : మే 12 :** మహాముత్తారం మండలంలో తునికాకు సేకరణ ప్రారంభమైంది. అడవి తల్లిని నమ్ముకుని జీవన ఉపాధి పొందే ఆదివాసీలు, గిరిజనలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారంగా అడవికి వెళ్లి తునికాకు చెట్ల నుండి ఆకులు కోసి మూటలు కట్టి ఇంటికి తీసుకువచ్చి ముచ్చట్లు చేస్తూ ఆకులు పేరుస్తూ కట్టలు కట్టి అమ్ముతుంటారు. ఈ సంవత్సరం కళ్ళేదారు కట్టకు మూడు రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లుగా సమాచారం. వేసవి కాలంలో పనులేమీ లేక ఖాళీగా ఉండే జనాలంతా అడవి బాట పట్టి చెట్లకున్న ఆకుల కోసుకొని అమ్ముకొని జీవన ఉపాధి పొందటం ఆనవాయితీగా వస్తున్న అందరికీ తెలిసిన విషయం. మొత్తం మీద ఈ సంవత్సరం తునికాకు సేకరణ జరుగుతుందా జరగదా అన్న సందేహంలో జనాలుండగా ఒకవైపు పల్లెల్లో ఎట్టకేలకు తునికాకు సేకరణ ప్రారంభమైనట్లు సమాచారం.

# వైశాఖ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**అక్షర వేదం/రాయికల్ మే 12:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సోమవారం రోజున వైశాఖ పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు పండితులు శివశంకర శర్మ ఘనంగా నిర్వహించారు... అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. సాయంత్రం మహిళలు మంగళారతులతో, శ్రీ వెంకటేశ్వర భక్త భజన మండలి వారిచే గానామృతాల మధ్య సాయిబాబా పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కనపర్తి శ్రీనివాస్, కొడిమ్యాల శంకర్, లింగమూర్తి, హరికృష్ణ, కటిక రాజేశం, సామాల్ల మధు, జవ్వాజి నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# భారత సైన్యం చేసిన పోరాటానికి అవమానం

● ఒక్క ట్వీట్ తో ప్రతీకార చర్య విరమణ సరికాదు ● దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలి ● దేశమంతా ఇందిరా గాంధీని జ్ఞాపకం చేసుకుంటున్నారు ● రాజకీయ నాయకుడిగా కాదు భారతీయుడిగా మాట్లాడుతున్నా ● ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు, దేశ ప్రజల ఆవేదన చెప్తున్నా ● ట్రంప్ ట్వీట్‌కి యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చిందో చెప్పాలి ● పహల్గామ్ లో చనిపోయిన జవాన్ల తల్లుల ఆత్మ క్షోభిస్తుంది ● రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మే 12 (అక్షర వేదం) :** మన సైన్యం చేసిన పోరాటానికి, జరిగిన అవమానం ప్రతీకార చర్య ఎటువంటి రూపం దాల్చక ముందే అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ఒక ట్వీట్ తో మోడీ యుద్ధం విరమణ చేశారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాద దాడి తరువాత సైన్యం తిరిగి దాడి చేస్తుంటే ఒక ట్వీట్ ద్వారా ఎలాంటి చర్చలు లేకుండా ఎందుకు ఆపారో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పహల్గామ్ సంఘటన తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వానికి సంఘీభావం చెప్తూ కఠినచర్యలు ఉండాలని కక్ష సాధింపుగా వివక్ష పూరితంగా ఆ ఘటన దేశాన్ని కదిలించివేసిందన్నారు. ముక్తకంఠంతో దేశ ప్రజలు ఆ దాడిని ఖండించిందని గుర్తు చేశారు. సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మీద దేశమంతా మన త్రివిధ దళాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారు.యుద్ధాన్ని ఒక ట్వీట్ తో విరమించి దేశ సౌత్రబౌమత్రానికి ప్రశ్నార్థకంగా చేశారన్నారు. ఇప్పుడు దేశమంతా ఇందిరా గాంధీని జ్ఞాపకం చేసుకుంటున్నారని అన్నారు. ఇందిరా గాంధీ ఆనాడు మా దేశ సమస్య పరిష్కారంచేసుకోగలం, బయటి దేశాలు ఇందులో భాగస్వామ్యం అవసరం లేదని ఆమె తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ నాయకుడిగా కాకుండా భారతీయుడిగా మాట్లాడుతున్న ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని, దేశ ప్రజల ఆవేదన చెప్తున్నానన్నారు. మనం ఊచకోత కు గురై దాయాది దేశాన్ని కట్టడి చేసే లోపల మాటలకే పరిమితమై చర్యలు ఒక ట్వీట్ తో ఆగిపోయాయని ఆవేదన ప్రజల్లో కన్పిస్తుందన్నారు. ఆనాడు సైనికులను చంపితే అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ని మౌనంగా ఎందుకు ఉన్నారు? అసమర్థుడువా నాది మోదీ నాది 56 ఇంచుల ఛాతి అని చెప్పిన ప్రధాని ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన దేశ సరిహద్దుల్లోఉన్న సైన్యానికి మద్దతుగా ర్యాలీలు చేపట్టాం అన్నారు. భారత ఆర్మీకి శాసన సభ్యుల నెల జీతం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు మేము మద్దతు ఇచ్చామని తెలిపారు. దేశాన్ని అవమాన పరిచే విధంగా ఒక ట్వీట్ తో ఆగిపోయిందన్నారు. దేశ ప్రజలను కలిచివేసిందన్నారు. డామేజ్ కంట్రోల్ చేసుకోవడానికి నిన్న త్రివిధ దళాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, తాము ఎక్కడెక్కడ అటక్ చేసామో చెప్పే ప్రయత్నం చేశారని అన్నారు. సరిహద్దును కాపాడు కోవడంలో ఎలాంటి రాజకీయాలు లేవన్నారు. సరిహద్దు భద్రతపై భారతదేశమంతా ముక్తకంఠంతో ఐక్యంగా ఉంటుందన్నారు. దేశ సౌరబౌమత్వంపై రాజకీయాలు లేవన్నారు. గతంలో మోడీ అనేక రకాలుగా మన్మోహన్ సింగ్ ను అవమాన పరిచారని అన్నారు. పహల్గామ్ సంఘటన తర్వాత దేశ భద్రత కోసం తీసుకున్న చర్యలు పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నట్టు మనకి జరిగిన నష్టం పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలని రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి అంత దమ్మున్న వ్యక్తి అయితే పార్లమెంట్ లో చర్చకు పిలవండని సవాల్ విసిరారు. ట్రంప్ ట్వీట్ కి యుద్ధం ఎందుకు ఆపాల్సి వచ్చిందో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. పహల్గామ్ లో చనిపోయిన వారి తల్లుల ఆత్మ క్షోభిస్తుందన్నారు. కాల్పుల విరమణ ప్రకటన చేసిన నాలుగు గంటల్లోనే కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే మీరు ఏం చేశారని ప్రశ్నించారు. భారతీయుడుగా నిన్న జరిగిన సంఘటన చూస్తుంటే బాధ అనిపిస్తుందని అన్నారు. పహల్గామ్ దాడి ఎంఐఎం కూడా ముక్తకంఠంతో ఈ దాడి పాకిస్తాన్ చేసిందని చెప్పారని అన్నారు. దేశమంతా ఐక్యంగా ఉందన్నారు. రాజకీయ నాయకుడిగా కాదు ఒక భారత పౌరుడిగా ఆవేదన చెందుతున్నానన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలు మళ్ళీ అడుగుతున్నా?పహల్గామ్ దాడి పాకిస్తాన్ చేసిందని ఒప్పుకున్న తరువాత కూడా మీరు ఏం చేశారు? మనకి జరిగిన నష్టం వాళ్ళకి జరిగిన నష్టాన్ని దేశ ప్రజలకు చెప్పాలన్నారు. లోక సభ రాజ్యసభలో చెప్పాలన్నారు. అప్పుడే విశ్వాసం ఉంటుందన్నారు. మన అంతర్గతంగా దాయాది దేశం మనపై దాడి చేస్తే ఎలాంటి చర్చ లేకుండా వాళ్ళు యుద్ధ విరమణ ప్రకటిస్తే మన సైనికులు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుసా? ఎలాంటి చర్చ లేకుండా ట్వీట్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే దేశ సైనికులు ఇబ్బందులు పడ్డారో దేశం మొత్తం ఆవేదన చెందుతుందన్నారు. ఇంత మంది చనిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారని దేశమంతా ప్రశ్నిస్తుందన్నారు. ఒక భారతీయుడిగా దేశ ప్రధానిని అడుగుతున్నా, దేశ ప్రజలందరికీ మోడీ సమాధానం చెప్పాలన్నారు.

## సింగరేణి స్కూల్‌ను పరిశీలించిన జిఎం

● తొలి దశ అడ్మిషన్లను త్వరగా పూర్తి చేయాలి



**అక్షరవేదం, 8ఇంక్లైన్ కాలనీ: మే12:** రామగుండం 2 ఏరియా సెక్టార్ 3 సింగరేణి స్కూల్‌ను సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ఆర్జీ2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి సందర్శించారు. కార్మిక కుటుంబాల పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో సీబీఎస్ఈ విధానంతో స్కూల్‌ను ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా స్కూల్‌లో మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గేమ్స్ రూం వంటి వసతులను పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తొలిదశ అడ్మిషన్లు త్వరగా ప్రారంభించాలని, స్కూల్ బస్సుల కోసం టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, ముష్కే సమ్మయ్య, బాజీ సైదా, అలాగే ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్,ఆర్జీ 3 బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి, జీఎం కమిటీ సభ్యులు గంధం సాంబశివరావు, నాయకులు మోట పలుకుల మహేందర్, చిట్టెంపెల్లి మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను పోలీస్ అధికారుల సమక్షంలో పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

**అక్షర వేదం/జోగులంబగద్వాల్ ప్రతినిధి:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపిఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ గారు డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లను, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో వడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు హోటల్ ను కూల్చాడని -01 ఫిర్యాదు.ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగింది.



## నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి..!





**అక్షర వేదం/రాయికల్, మే12 :** నిస్వార్థంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్,డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు..



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి:** గద్వాల ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## రైతులకు వెంటనే గన్ని బ్యాగులు ఇచ్చి వడ్లు కొనుగోలు చెయ్యాలి



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి:** జోగులంబ గద్వాల్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట రైతులు చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణ మద్దతు ఇచ్చారు. రాయచూరు నుంచి వస్తున్న వడ్లను కొనరాదని డిమాండ్ చేశారు. రాయచూరులో క్వింటాల్ ధర రూ.1400 ఉందనీ తెలంగాణలో రూ.2600 క్వింటాల్ ధర ఉందన్నారు. రాజకీయ నాయకులు, అధికారులుకుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని పల్లయ్య ఆరోపించారు.

## ఇసుక లారీల ప్రమాద బాధితులను పరామర్శించిన పెద్దపెల్లి ఎంపీ



**అక్షర వేదం/కాటారం : మే 12:** సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాటారం మండల కేంద్రంలోని ధన్వాడ గ్రామం ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన రాజలింగు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే కాటారం సబ్ స్టేషన్ పల్లికి చెందిన తోట రవి ఇసుక లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన సంఘటన సందర్భంగా తోట రవిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సహాయానికి హామీ ఇచ్చారు.

## నిమ్స్ హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నరేందర్ రెడ్డిని పరామర్శించిన జిల్లెల ఆదిత్య రెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో నరేందర్ రెడ్డిని కలిసిన నేషనల్ ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ హెడ్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి నరేందర్ రెడ్డి కి మనోధైర్యం చెప్పి తొందరంగా రికవరీ అవ్వాలని కోరుకున్నారు

## జాతీయ జర్నలిస్టు అవార్డు బహుకరణ

**అక్షర వేదం/మంథని:** పెద్దపెల్లి జిల్లా మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన జంజర్ల రమేష్ తక్కువ కాల వ్యవధిలో తెలుగు వార్త రిపోర్టరుగా ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ అవార్డును సోమవారం రోజున అందుకున్నారు.తెలుగు వార్త పోలిటిషన్స్, బ్రాడ్ కాస్టింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్రూపు చైర్మన్ డాక్టర్ ఎస్ కె జలిల్ ,సబ్ ఎడిటర్ మల్లాడి ప్రసాదరావు,జిల్లా ఇంచార్జ్ నర్సింగరావు,పలువురు పత్రిక విలేకరులు ఈ సందర్భంగా ఆయనను ప్రశంసించారు



## బీరప్ప కళ్యాణ మహోత్సవానికి హాజరైన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**- భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం**



**అక్షరవేదం/రామన్నపేట మే 12:** రామన్నపేట మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి హాజరైన. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్,మాజీ జడ్పీటీసీలు రామకృష్ణారెడ్డి , గడ్డమిది పాండరి,బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం





**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో కురుమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం రోజున మండల అధ్యక్షులు మహేందర్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. కురుమలంతా ఐక్యతతో ఈ సభ్యత కార్యక్రమం నిర్వహించుకొని గ్రామస్థాయిలో మన కురుమల సమస్యలను ప్రభుత్వంపై పోరాడవలసిన అవసరం ఉంది కాబట్టి గ్రామస్థాయి కమిటీ ఎన్నుకొని మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అధ్యక్షున్ని ఎన్నుకొని కురుమల రాజ్యాధికారం కోసం చట్టసభలో పోరాటాన్ని చేయడం కోసం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, అధ్యక్షులు కర్రె మల్లేష్, మాజీ అధ్యక్షులు కర్రె కృష్ణ, గుల్లేని జహంగీర్, కర్రె సత్యనారాయణ, ఎర్ర మల్లయ్య, కర్రే చంద్రశేఖర్, మోటే సురేష్, కర్రే స్వామి, కర్రె మధు, కర్రె మధు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనం కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతి

**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ 3వ వార్డు ఎస్సీ కాలనీలో మహిళ సంఘం భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సోమవారం రోజు కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే ఐలయ్య స్పందించి త్వరలో మహిళ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమ ంలో బూడిద నర్సమ్మ,బూడిద కిష్టమ్మ, ఇటికాల గౌరమ్మ,బూడిద కమలమ్మ, బూడిద అంజమ్మ, గుడ్ల నరేష్ కుమార్, బరిగే రామ్ చందర్, బూడిద మధు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల లక్ష్యంగా గంజాయి సరఫరా చేస్తున్న ముఠా గుట్టురట్టు..!

**● ఏడు లక్షల 50వేల విలువగల 15 కిలోల గంజాయి పట్టివేత.. ● నలుగురు అరెస్ట్, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం ● అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన శిక్ష తప్పదని సిఐ ప్రవీణ్ హెచ్చరిక**

**అక్షరవేదం/గోదావరిఖని: మే12:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేసినట్లు రామగుండం సిఐ ప్రవీణ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండు గంజాయి విక్రయిస్తున్న ముఠాను సోమవారం అరెస్టు చూపారు. బుగ్గ గుట్ట అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను విచారించగా 15 కిలోల గంజాయితో పట్టు పడినట్లు ఆయన తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా ఒడిశా రాష్ట్రం నుండి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కూలీలకు విక్రయిస్తున్నారన్నారు. వేరు వేరు



ప్రాంతాలకు చెందిన నలుగురు యువకులు ఈజీ మనీ కోసం ముఠాగా ఏర్పడి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సిఐ చెప్పారు. జల్సాల కోసం గంజాయి పెడ్లర్లుగా మారి పారిశ్రామిక ప్రాంతంలో విక్రయిస్తున్నారన్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన అలెక్స్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని... పట్టుకున్న నలుగురిని రిమాండ్ తరలిస్తామన్నారు. వీరి వద్ద నుండి 7లక్షల 50వేల రూపాయల విలువగల 15 కిలోల గంజాయి తోపాటు నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.





# సింగరేణికి ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ పురస్కారం

**● సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ పురస్కారం అందజేత**

**అక్షరవేదం/గోదావరిఖని: మే12:** బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు. సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేత ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని



ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు.కంపెనీ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ మాట్లాడుతూ... సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విలేజ్ డెకాయిట్ కమిటీలుగా మారిన వీడీసీలపై న్యాయ పోరాటం

**● ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నిజ నిర్ధారణ బృందం**

**నిజామాబాద్, మే 12 (అక్షర వేదం) :** గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతూ విలేజ్ డెకాయిట్ కమిటీలుగా మారిన వీడీసీలపై న్యాయ పోరాటం చేస్తామని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ బృంద నాయకులు పొన్నం దేవరాజ్ గౌడ్, శాంసన్, వీ.ఎం.కృష్ణ, సాయిని నరేందర్, అనంత ఆంజనేయులు, రాజారామ్, సుమలత, కందుకాల సురేష్, వెంకటేష్ ప్రసాద్, రాజశేఖర్ లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడు మండలం తాళ్ళరాంపూర్ లో భారత్ ముక్తి మోర్చా నాయకులు రాజేష్ రక్షక్ అధ్యక్షతన సోమవారం జరిగిన నిజ నిర్ధారణ సమావేశంలో వారు పాల్గొని బాధిత ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం వారు మాట్లాడుతూ మోర్తాడ్ మండలంలో వీడీసీ నాయకులు గత సంవత్సరం కాలంగా ఎన్నో దౌర్జన్యాలకు పాల్పడుతూ అణగారిన ప్రజలను సంఘ బహిష్కరణలు చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. గత సంవత్సర కాలం నుండి తాళ్ళరాంపూర్ లో ఆధిపత్య కులాల వారు వీడీసీల పేరుతో భూమి సమస్యను సృష్టించి, గౌడ కులస్తులను తాళ్ళు ఎక్కాలని బలవంతం చేశారని, తాళ్ళు ఎక్కకుంటే ఐదు లక్షల రూపాయల అపరాధ రుసుము చెల్లించాలని ఒత్తిడి చేశారని వాపోయారు. పెనాల్టీ కట్టనందుకు గౌడ కులస్తులను గ్రామ బహిష్కరణ చేశారని, తాటి చెట్లను, ఈత వనాన్ని తగలబెట్టి భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. అంతటితో ఆగకుండా శ్రీరామ నవమి రోజున నవమి ఉత్సవాల్లో పాల్గొన్న గౌడ మహిళలను ఆ ఉత్సవాల నుండి అగౌరవంగా బహిష్కరించి అవమానించారని బాధిత మహిళలు తెలిపారు. వీడీసీల దౌర్జన్యాలపై గత మూడు నెలల నుండి పోలీసులకు ఎన్ని పిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వీడీసీ నాయకులు అందరూ ఆధిపత్య కులాల వారైనందునే వారికి అన్యాయం జరుగుతుందని



తెలిపారు. జనబలం కలిగిన ఆధిపత్య కులాల దౌర్జన్యాలకు చిన్న కులాల వారు ఎన్నో బాధలు పడుతున్నారని,వీడీసీల పేరున ఆధిపత్య కులాల వారు ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని తెలిపారు. పోలీసులు ప్రకటనలకే పరిమితం అవుతున్నాని, స్థానిక ఎమ్మెల్యే ఇతర నాయకులు ఎవరూ కూడా స్పందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఐ.ఎల్.పి.ఎ బృంద నాయకులు మాట్లాడుతూ వీడీసీల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని, జనబలం కలిగిన కులాల ఆధిపత్యం పోవడానికి న్యాయ పోరాటం చేయాల్సిన అవసరముందని అన్నారు. ఏక కాలంలో సామాజిక, రాజకీయ, న్యాయ పోరాటం చేయాలని, ప్రజా సంఘాల నాయకులతో గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసినప్పుడు ప్రజలు ధైర్యంగా ముందుకు వస్తే ఇలాంటి అసాంఘిక ఆధిపత్య శక్తులను కట్టడి చేసి వీడీసీ లను నిర్మూలన చేయవచ్చని అన్నారు. రాజ్యంగేతర శక్తిగా తయారైన వీడీసీ లు రాజ్యాంగ హక్కులను పక్కకు నెట్టి అక్రమ పాలన కొనసాగుస్తుంటే స్థానిక పాలకులు, ఎమ్మెల్యేలు చోద్యం చూస్తున్నారని అన్నారు. ప్రతి వృత్తి కులాల నుండి పెద్ద ఎత్తున డబ్బు వసూళ్లు చేస్తున్నారని, అలాంటి హక్కు వారికి ఎక్కడిదని అన్నారు. ఆధిపత్యంతో గ్రామంలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని, గతంలో పేదలకు కేటాయించిన భూములను సైతం వీడీసీల నాయకులు గ్రామ అభివృద్ధి పేరుతో లాక్కుంటూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నో పోరాటాలకు నిలయమైన తెలంగాణలో ఇలాంటి సామాజిక దుర్మార్గాలు జరగడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇలాంటి దుర్మార్గాలు జరుగుతున్నా ఈ ప్రాంత నాయకులు ఏమి చేస్తున్నట్లని, ప్రజల ఓట్ల కోసం ఇల్లు ఇల్లు తిరిగే నాయకులు ఇలాంటి దౌర్జన్యాలు జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నిర్వహించిన నిజ నిర్ధారణ కమిటీ ముందు భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ బట్టు, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ రక్షక్, మాజీ సర్పంచ్ రామాగౌడ్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, గౌడ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, నాయకులు లలిత, కళ్యాణి, సంతోష, మౌనిక, నారాగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్, పెద్ద గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీలతో రైతుకు అండగా ప్రభుత్వం: డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి

**అక్షర వేదం/వనపర్తి** :రైతులతో మమేకం కావడానికి ,క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చేపట్టారు. గోపాల్ పేట్ మండలం మున్ననూర్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు.కార్యక్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కూలీల కొరత ఇబ్బందులతో పాటు శ్రమ ,పెట్టుబడితగ్గించడంలో ఆధునిక పనిముట్లు, యంత్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.నాటడం, కలుపు తీయడం ,మందుల పిచికారి, ఎరువులు అందించడం, నీటిపారుదల, రవాణా, పంట కోతలు, నూర్పిడి వంటి ముఖ్యమైనపనుల్లో కొత్తగా మార్కెట్లోకి వస్తున్న వివిధ పనిముట్ల ,యంత్రాలను రైతులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలైన మొదటి వర్షాకాలం పంట కాలంలో మునుపెన్నడు లేని విధంగా 66 లక్షల ఎకరాలలో 153 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించగలిగినామని అన్నారు.పండించిన వరి ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వమే కొన్నదని అందులో సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇచ్చిందని అన్నారుప్రజా ప్రభుత్వం ఒక వ్యవసాయ రంగం పై మాత్రమే 54 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా



కాపాడుకుంటుందని అందులో భాగమే రెండు లక్షల రుణమాఫీని 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశామని అన్నారు వ్యవసాయ పనిముట్లు,యంత్రాలపై గత కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీలపై యంత్రాలను రైతులకు అందించేవారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంబంధించిన యంత్రాలపై ఎలాంటి సబ్సిడీ ఇవ్వకుండా రైతులకు నష్టం చేసిందని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఖర్చులు తగ్గుదల ,సమయం ఆదా, వేగవంతంగా పనులు పూర్తి కావడం ,సాగు విస్తీర్ణం పెరుగుదల, ఉత్పాదక సామర్థ్యం పెరుగుదల వంటి అంశాలలో సాధిస్తున్న ప్రగతి గూర్చి మా రైతులకు అండగా ఉండాలని కోరారు.నేడు మార్కెట్లో సేంద్రీయ పంటలకు మంచి డిమాండ్ ఉంది కాబట్టి రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయానికి మొగ్గు చూపాలని కోరారు.రైతులు ఒక వరి పంటను పండించకుండా వివిధ రకాల పంటలు పండించి మంచి లాభాలు పొందాలని అన్నారు.రైతులు అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను వాడి లాభదాయకంగా లబ్ధి పొందాలని సూచించారు. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి శాలువలు కప్పి సన్మానించారు.వ్యవసాయంలో రసాయనిక ఎరువులను తగ్గించి పంటలను ఏ విధంగా పండించాలే అనే అంశంపై రైతులకు శాస్త్రవేత్తలు విన్నవించారు. కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు , గోపాల్ పేట్ సింగల్ విండో అధ్యక్షుడు రఘు,గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, గ్రామ రైతులు, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిరమల్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సత్యం, రాములు, రమేష్ , అంజి,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయండి...

- కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి

**అక్షర వేదం/జగిత్యాల,మే12:** ఈనెల 14న కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను విజయ వంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి పిలుపు నిచ్చారు. సోమవారం జగిత్యాల లోని ఆర్డీవో చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతనపౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహా సభల కరపత్రం ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదన కుమార స్వామి మాట్లాడుతూ ఈనెల 14 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో ఈ మహా సభలు జరుగుతాయని అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నలు మూలల నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యా వంతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు



పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై బహిరంగ సభలో వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి లు ప్రసంగిస్తారని ఆయన వివరించారు. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, హక్కుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన వివరించారు. మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ల ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పీస్ కమిటీ, దేశ వ్యాప్త మేధావుల కమిటీ శాంతి చర్చలకై కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లు చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామని బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో వెల్లడించారని ప్రజలు హర్షధ్వానాలతో జై కొట్టారని సూచించారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే సమయంలో కరీంనగర్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలోపౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, ఉపాధ్యక్షులు నార వినోద్, కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మణ్, కడ రాజన్న, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, టిఫిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చెట్టి రాజేశ్వర్, ముంజాల సత్తయ్య గౌడ్, కొప్పుల శంకర్, నారపాక నర్సన్న, గంగరాజు, నార పాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ఏకైక ఎజెండా

- నేను మాటలు చెప్పడం కాదు పనులు చేసి చూపించడమే నాకు తెలుసు
- కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు
- నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసిన జ్ఞానం వస్తలేదు
- ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా వెనకడుగు వేసేది లేదు









**అక్షర వేదం/హనుమకొండ, మే 12:** రూ. 800కోట్లు కాదు 8పైసలు కూడా తేలేదు అంటున్న వారు నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాలు చూసి అయినా బుద్ధి తెచ్చుకోవాలని, నియోజకవర్గ అభివృద్దే ఎజెండాగా ముందుకు వెళ్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న బంజారా భవన్, 100 పడకల అస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి శంకుస్థాపన శిలాఫలకాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం లోని అన్ని గిరిజన తండాలకు రూ. 77కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 20 తండాలకు 38 కిలోమీటర్ల మేర బీటి వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 17వేల ఓట్ల జనాభా ఉన్న ఉన్న గిరిజనులకు నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని రూ. 2 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలు అయిన 8 గిరిజన తండాలకు రూ. 1కోటి 60 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో 63లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణ పనులు చేసుకున్నామని త్వరలోనే ప్రారంభించు కొనున్నట్లు తెలిపారు. బంజారా భవన్ వద్ద లేవలింగ్, డైనింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. అతి త్వరలోనే స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నా యని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 70కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వాటికీ వీలైనంత మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 26కోట్లతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 100పడకల అస్పత్రి నిర్మాణం డిగ్రీ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయిన కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని కానీ అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని, నియోజకవర్గ ప్రజలు సంగర్వాంగ తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసింది

## - బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్



**అక్షర వేదం/కేశంపేట, మే 12:** కేశంపేట మండలం కాకునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, మలిదశ ఉద్యమకారుడు వద్యవత్ నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసిందని బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి జరిగిన ప్రమా దంలో నిల్యా నాయక్ మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు వారి స్వగృహానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. వారి వెంట పీఎసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, కోటేశ్వర్, జమాల్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రశాంత్‌ని ఆశీర్వదించిన ఈటల రాజేందర్

## - శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్



**అక్షర వేదం/షాద్ నగర్, మే 12:** ప్రజల్లో సేవా పథంలో తనదైన ముద్ర వేస్తున్న బీజేపీ యువ నాయకుడు, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య నేతృత్వంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ ముఖ్య నేత ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ప్రశాంత్ ముదిరాజ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లోకి నడిచే నాయకుడు, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే యువతలో రోల్ మోడల్ అంటూ ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వచనాలు అందించారు.

# కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి క్రీడాకారులకు కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజ్,ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, యువజన మండలి సభ్యులు యాస మహేందర్ రెడ్డి,గుండెగాని కిరణ్ గౌడ్,గడ్డం సతీష్ గౌడ్, యాస సుభాష్ రెడ్డి,సూర్య, గుండెగాని వినయ్,లక్ష్మణ్, అభినయ్,భరత్,రాజు, సాయి,బండారి సాయి,రామ్ చరణ్, మనీ,శివ,పంజాల శివ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్



టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.




# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పాలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

# నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందు కోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతు న్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.





# పాన్ ఇండియా పేరుతో వంచన

## • అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు

తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

## • కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచుకోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకొచ్చింది.

